28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో పాల్గొనే నిమిత్తం సోమవారం మధ్యాహ్నం విశాఖ చేరుకున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌కు విశాఖ విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులు. ఈ సందర్భంగా పలువురు అధికారులకు కేంద్ర మంత్రి సత్కరించారు.
విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం:

తోపుడుబండ్ల కార్మికులపై దాడులు ఆపాలి

- తొలగించిన తోపుడు బండ్లను యధావిధిగా కొనసాగించాలి
- జీవీఎంసీ కమిషనర్‌కి వీధి వ్యాపారులు హెచ్చరిక
- జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన
- సీఎం పర్యటన నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్తు

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: నగరంలో వీధి వ్యాపారుల బడ్డీల తొలగింపునకు నిరసనగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు వీధి వ్యాపారులంతా ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకత్వంలో మహాధర్నా నిర్వహించారు. విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. జీవీఎంసీ కార్యాలయానికి వెళ్ళకుండా వారిని అడ్డుకోవడంతో వారంతా అక్కడే మహా ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్‌లు మాట్లాడుతూ నగరవ్యాప్తంగా 8 జోన్ల పరిధిలో సుమారు 2500 తోపుడుబండ్లు, బడ్డీలు తొలగించడం అన్యాయమని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఉపాధి అవకాశాలు లేక స్వయం ఉపాధిగా తోపుడు బండ్లు, వీధి విక్రయదారులుగా వ్యాపారాలు చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. వీరిపై ఏ రకమైన నోటీసులు లేకుండా తోపుడుబండ్లను తొలగించి ఈ కుటుంబాలను రోడ్డు మీదకు నెట్టేయడం సిగ్గుచేటన్నారు. తోపుడు బండ్లు, వీధివిక్రయదారులపై దాడులు ఆపాలని, పగలగొట్టిన తోపుడుబండ్లకు నష్టపరిహారం ఇవ్వాలని, తొలగించిన తోపుడుబండ్లను అదే స్థానంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏ రకమైన హెచ్చరికలు నోటీసు లేకుండా తోపుడుబండ్ల కార్మికులను రోడ్డుపాలు చేయడం అన్యాయమని విమర్శించారు.

వీధివిక్రయదారుల చట్టాన్ని అమలు చేయకుండా 32 తోపుడుబండ్లను పాత కమిషనర్ హరి నారాయణ తొలగిస్తే సిఐటియు హైకోర్టుకు వెళ్లి అదే స్థానంలో కార్మికులను వ్యాపారం చేసుకోవడానికి పర్మిషన్ తీసుకురావడం జరిగిందని, వీధివిక్రయదారుల చట్టాన్ని అమలు చేయనందువలన ఈ కమిషనర్‌పై 2000 జరిమానా జైలు శిక్ష విధించడం కూడా జరిగిందని అన్నారు. ఇప్పుడు ప్రస్తుత కమిషనర్ కూడా వీధివిక్రయిదారుల చట్టాన్ని అమలు చేయకుండా తోపుడు బండ్లు, చిల్లర వర్తక కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. స్ట్రీట్ వెండర్స్ చట్టం పరిధిలో జీవో నెంబర్ 137 ,151 లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. ఈ జీవోల ప్రకారం వీధి విక్రయదారులకు వెండింగ్ కార్డులు ఇవ్వాలని, ఎక్కడికక్కడ వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని, ముద్ర లోన్లు ఇవ్వాలన్నారు. తోపుడుబండ్లు కార్మికులపై దాడులు ఆపకపోతే జీవీఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీధి విక్రయదారుల సంక్షేమ సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, పడాల గోవింద్, నాగభూషణం, ఎం.మన్మధరావు, భీంపల్లి రాము, పిల్లి వీర్రాజు, గాయత్రి, సత్యవేణి, తోపుడుబండ్ల సంఘం జిల్లా అధ్యక్షులు మూర్తి, సిఐటియు నాయకులు పి.వెంకట్రావు, ఓ.అప్పారావు, ఎం.సుబ్బారావు, అనసూయ, పి.రాజ్ కుమార్, తోపుడు బండ్ల, చిల్లర వర్తక కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పి.వెంకట రెడ్డి, విశాఖ తోపుడుబండ్లు, చిల్లర వర్తక కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంగుడు సింహాచలం, జీవీఎంసీ పరిధిలో 1500 మంది తోపుడుబండ్లు కార్మికులు పాల్గొన్నారు.

హాకర్ జోన్లు ఏర్పాటు చేస్తాం
కమిషనర్‌తో చర్చించి వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం
జీవీఎంసీ అధికారులు వెల్లడి

ఈ సందర్భంగా ధర్నా వద్దకు విచ్చేసిన జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్లు డివి రమణమూర్తి, యస్ యస్ వర్మ, చీఫ్ సిటీ ప్లానర్ కె.ప్రభాకర్‌లు గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న ఆందోళన వద్దకు వచ్చారు. ఏఐటీయుసీ, సీఐటీయూ నాయకులు వారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రణ చేసేందుకే రోడ్లపై ఉన్న ఆక్రమణలను తొలగించామని, త్వరలో జోన్లవారీగా హాకర్ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ డిమాండ్లపై ముఖ్యమంత్రి విశాఖ పర్యటనలో ఉండడం వల్ల జీవీఎంసీ కమిషనర్ అందుబాటులో లేరని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, అన్ని జోనల్లో ఉన్న స్ట్రీట్ వెండింగ్ కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

సీపీఐ నాయకుల ముందస్తు అరెస్టు

మధురవాడ: చిల్లర వర్తకుల చలో జీవీఎంసీ సందర్భంగా ఇళ్ల వద్ద ముందస్తు అరెస్టులు చేయడాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు, పార్టీ నాయకుడు వాడ్రాసి సత్యనారాయణ ఖండించారు. సీఎం చంద్రబాబు పర్యటన ఉండడంతో చలో జీవీఎంసీలో పాల్గొనే అవకాశం లేకుండా పోలీసులు వారిని ఇళ్ల వద్దే ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా పైడిరాజు, సత్యనారాయణ మాట్లాడుతూ చిల్లర వర్తకులకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. వారికి హాకర్ జోన్లు ఏర్పాటు చేయాలని కోరారు. గత అనుభవాలను సీఎం చంద్రబాబు గుర్తించుకోవాలన్నారు. పేదలకు అన్యాయం చేస్తే తిరిగి అధికారంలోకి రావడం కష్టమన్నారు. విద్యుత్ ఉద్యమాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ జిల్లాలో నిర్వహిస్తున్న 28వ జాతీయ ఈ గవర్నెన్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు వాయుమార్గం ద్వారా సోమవారం ఉదయం నగరానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్థానిక నేతలు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. సోమవారం ఉదయం 9:45 గంటలకు హెలికాప్టర్ ద్వారా బీచ్ రోడ్డులో గల కోస్టల్ బ్యాటరీ వద్ద హెలిపాడ్‌కు చేరుకున్న చంద్రబాబు నాయుడికి పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్, సీఎం రమేష్, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎమ్మార్డీఏ కమిషనర్ కె.విశ్వనాథన్, జిసిసి ఎండి కల్పనా కుమారి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎన్టీఆర్ వైద్య సేవ సీతంరాజు సుధాకర్, ఏపీ ఆయిల్ సీడ్స్ చైర్మన్ గండి బాబ్జి, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, డిసిపి మేరీ ప్రశాంతి, డిసిపి అడ్మిన్ కృష్ణ కాంత్ పాటిల్‌లు ఘన స్వాగతం పలికారు.

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి స్వాగతం పలికిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖలో 2025 సెప్టెంబర్ 22, 23 తేదీలలో జరుగుతున్న 28వ జాతీయ ఈ గవర్నెన్స్ సదస్సుకు విచ్చేయు సందర్భంగా సోమవారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయనంద్‌కు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పుష్పగుచ్ఛాన్ని అందించి ఆత్మీయ సాదర స్వాగతం పలికారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి అనుబంధ దేవాలయం, క్షేత్ర పాలకులు శ్రీ బాలత్రిపురసుందరీ సమేత త్రిపురాంతక స్వామివారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం నుండి భక్తి శ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తులు ఈ పవిత్ర పూజల్లో పాల్గొనదలచిన భక్తులు కొండపై పి.ఆర్.ఓ కార్యాలయంలోని కౌంటర్లో రూ.1,000/- టిక్కెట్లు తీసుకొని దసరా ఉత్సవ పూజలలో పాల్గొన వచ్చునని అధికారులు పేర్కొన్నారు. పూజా మహోత్సవాలను ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణాధికారి బి.సత్య శ్రీనివాస్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

త్వరితగతిన గూగుల్ డేటా సెంటర్ భూ సేకరణ
భీమిలి ఎమ్మెల్యే గంటాతో సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర - పీఎం పాలెం: గూగుల్ డేటా సెంటర్ కోసం తర్లువాడలో భూములిచ్చిన రైతులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నగరానికి వచ్చిన ఆయనకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కోస్టల్ బ్యాటరీ హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. ప్రతిష్టాత్మకమైన డేటా సెంటర్ కోసం రైతులు భూములిచ్చి ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని గంటా చెప్పారు. అదనపు పరిహారం గురించి కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు చేసిన విజ్ఞప్తిని సీఎం దగ్గర ప్రస్తావించారు. అన్ని గ్రామాల్లో ప్రభుత్వ మార్కెట్ రేటు పెంచినప్పటికీ.. తర్లువాడ గ్రామంలో మార్కెట్ రేటు పెంపును వర్తింపజేయలేదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ రైతుల విజ్ఞప్తిని పరిశీలించి పరిహారం పెంపుపై ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సాంకేతికత దోహదం

విశాఖ ఎంపీ శ్రీ భరత్

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత ప్రజల నుండి అనేక అర్జీలు, వినతులు వస్తున్నాయని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ ఈ-గవర్నెన్స్ సభలో ఎంపీ శ్రీభరత్ పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సాంకేతికతలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండేలా కృషి చేస్తున్నామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ప్రజల దగ్గర ఏమైనా మంచి ఆలోచనలు లేదా పద్ధతులు ఉంటే వాటిని స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని, అలాగే దేశంలో ఎక్కడ మంచి సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా దాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. గ్రీవెన్స్ పరిష్కారం కోసం కొత్త ప్రణాళికలు రూపొందించడం, సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కొత్త ఇన్నోవేషన్లు తీసుకు రావడం చాలా అవసరమని ఎంపీ అన్నారు. ఈ దిశగా నిరంతరం కొత్త మార్గాలను అన్వేషించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సాంకేతికతను వినియోగించి ప్రజలకు సేవలను చేరవేయడంలో ఆంధ్రప్రదేశ్ ఎప్పటికప్పుడు ముందే ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ఈ-సేవ, మీ-సేవ పద్ధతుల ద్వారా పౌరసేవలను ప్రజల గడప దాకా చేర్చిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు.

మండల కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ తాత్రాజు

విశాలాంధ్ర - ఆనందపురం: టీడీపీ పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు కుటుంబమంతా కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలే, కుటుంబంలో అనేక పదవులు చేపట్టిన నేపథ్యం ఉన్న నాయకులు కష్ట కాలంలో పార్టీకి మేమున్నామంటూ నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ పార్టీకి బలంగా ఎదగడానికి కృషిచేస్తూ టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ తాత్రాజు అప్పారావు అందరి మన్నలను పొందుతూ ఉన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జడ్పిటిసి ఎన్నికల్లో పోటీగా నిలిచి సుమారు 13 వేల పైచీలకు ఓట్లు సాధించి మండలంలో టీడీపీ బలంగా ఉంది అనడంలో ప్రముఖ పాత్ర పోషించారు. అప్పటినుండి పార్టీకి కష్టపడి పని చేస్తూ మండలంలో ముఖ్య నాయకుడిగా ఎదుగుతూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ కార్యకర్తలకు తోడుగా ఉంటున్నారు. 2022 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం టీడీపీ, జనసేన, బిజెపి, ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మండల నాయకుడిగా పనిచేశారు. అటువంటి నాయకత్వాన్ని చూసిన భీమిలి శాసనసభ్యులు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆనం దపురం మండల పార్టీ అధ్యక్షులుగా ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులుగా నియమించిన శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు, యువ నాయకులు రవితేజకు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం మరింత బలంగా పని చేస్తానని ఈ సందర్భంగా అధ్యక్షులు తెలిపారు.

కుటుంబాన్ని చిదిమేసిన పిడుగు

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పిడుగుపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పీఎం పాలెం: కొమ్మాది గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం (స్పోర్ట్స్ కాంప్లెక్స్)లో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న దోహర్తి సూర్యప్రకాష్ (37) సోమవారం గ్రౌండ్‌లో గ్రాస్ కటింగ్ చేస్తూ ఉండగా పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. సూర్య ప్రకాష్ స్వగ్రామం ఆరిలోవ దగ్గర గల నెహ్రూ బజార్ సమీపంలో నివాసం ఉంటున్న మృతుడికి భార్య ఆశ (32), కుమార్తెలు తేజశ్రీ (12), పాప సోమేశ్వరి (4) ఉన్నారు. పిడుగుపాటు సంఘటన తెలుసుకున్న ఆ కుటుంబం కన్నీరు మున్నీరై విలపించారు. తమ పెద్దదిక్కు కోల్పోయామని తమ జీవనాధారం తమ ఆడ పిల్లల భవిష్యత్తుపై భార్య తీవ్రంగా రోధించింది. పిడుగు రూపంలో తమ కుటుంబాన్ని ఛిద్రం చేసిందని కుటుంబ సభ్యులంతా తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గత 10 ఏళ్లగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీలో అవుట్సోర్సింగ్ విధానంలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో ఉండగా పిడుగుపాటుకు మృతి చెందారు. సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతుడ్ని మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు, సహచర ఉద్యోగులు డిమాండ్ చేశారు.

ఛలో జీవీఎంసీని విజయవంతం చేయండి: వైసీపీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న బడ్డీలను, తోపుడు బండ్లు వ్యాపారుల కూల్చివేతలను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న చలో జీవీఎంసీ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని జిల్లా వైసీపీ అధ్యక్షులు కేకే రాజు పిలుపునిచ్చారు. చిరు వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ మంగళవారం ఉదయం 9:30 గంటలకు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జి.వి.ఎం.సి. ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం నుండి జి.వి.ఎం.సి ప్రధాన కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి అనంతరం జీవీఎంసీ కమిషనర్‌కి వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు, జిల్లా వాణిజ్య భాగం అధ్యక్షులు సంకాబత్తుల ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగ ప్రగతికి కృత్రిమ మేధ దోహదం

విశాలాంధ్ర - మధురవాడ: దేశంలోని వ్యవసాయ రంగంలో నాణ్యతతో కూడిన పంటలను వృద్ధి చేయడానికి, మానవ రహిత డ్రోన్‌ల ఆధారంగా పంటలను పర్యవేక్షించడానికి, కాలానుగుణంగా సాగు విధానాలను మార్పు చేసుకోవడానికి కృత్రిమమేధ ఎంతగానో ఉపయోగపడుతుందని గీతంలో జాతీయ స్థాయి ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ (ఎఫ్‌డిపి) కార్యక్రమంలో నిపుణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. భారత

దేశం వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను కలిగి ఉందని ముఖ్యంగా 80 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారన్నారు. వ్యవసాయ రంగం 46 శాతం మందికి ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. కృత్రిమ మేధ సహకారంతో పంటల ఆరోగ్యం, భూమి నాణ్యత, వాతావరణ పరిస్థితులను గుర్తించి రైతులకు సకాలంలో సూచనలు చేయవచ్చునన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ కృత్రిమమేధ ఆధారంగా వ్యవసాయ సమాచారాన్ని విశ్లేషించి డేటా ఎనలిటిక్స్‌తో రైతులకు ఖచ్చితమైన మార్గదర్శకం చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.భరణి చంద్ర కుమార్, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రవిబాబు, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ సిఎస్ఐఆర్ చండీఘర్ డాక్టర్ రితేష్‌కుమార్, ఐఐటి గౌహతి నుంచి డాక్టర్ గుహై, ఎఫ్‌డిపి కన్వీనర్‌లు ప్రొఫెసర్ బి.రాజేష్‌కుమార్, డాక్టర్ వి.జ్యోతి, డాక్టర్ ఐ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జ్యోతిరావ్ పూలే మార్గంలో పయనిద్దాం

- ఈ నెల 30న దళిత విముక్తి ఆధ్వర్యంలో 'సత్యశోధక్ మహాసభ-ర్యాలీ'

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మహాత్మ జ్యోతిరావ్ పూలే సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి 152 ఏళ్లయిన సందర్భంగా దళిత విముక్తి ఆధ్వర్యంలో సత్యశోధక్ మహాసభను నిర్వహిస్తున్నామని దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ తెలిపారు. నగరంలోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమ వాల్ పోస్టర్, ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న విజయనగరం జిల్లా కొత్తవలస మండల కేంద్రంలోని రామా కళ్యాణ మండపంలో ఉదయం 11 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు ఈ మహాసభ జరుగుతుందని తెలిపారు. కొత్తవలస జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి సభా ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా యుపీఎస్సీ పూర్వ సభ్యులు ప్రొఫెసర్ కె.ఎస్.చలం, దామోదర సంజీవయ్య లా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సుధ, లీడర్ పత్రిక సంపాదకుడు వి.వి.రమణమూర్తి, మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కొరివి సుందర్రావు, మానవ హక్కుల వేదిక నాయకులు వి.ఎస్.కృష్ణ, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు టి.శ్రీరామ్మూర్తి, న్యాయవాది పల్లేటి అప్పారావు, నవయాన బహుజన సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ, ఆదివాసీ జేఏసీ కన్వీనర్ రామారావు దొర, జాతీయ హేతువాద సంఘాల సమాఖ్య (ఫిరా) కార్యదర్శి ఎం.ఎస్.బుద్ధ, భా.నా.స ఉభయ రాష్ట్రాల అధ్యక్షుడు జీడి సారయ్య హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవయాన బహుజన సంక్షేమ సంఘం కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ, ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు, భారత నాస్తిక సమాజం నాయకులు రాంప్రభు, దళిత విముక్తి ప్రతినిధులు బంకపల్లి అప్పారావు, బి.సన్యాసమ్మ, ఎస్.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకి చిరుధాన్యాల చిత్రపటం

విశాలాంధ్ర - విశాఖ: విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుకు చిరుధాన్యాలతో రూపొందించిన సీఎం చిత్రపటాన్ని వి.ఎం.ఆర్.డి.ఏ. చైర్మన్ ప్రణవ్ గోపాల్ అందజేశారు. ఈ గవర్నెన్స్ సదస్సులో పాల్గొనడానికి ముఖ్యమంత్రి సోమవారం విశాఖ వచ్చారు. నావెల్ కోస్టల్ బ్యాటరీ వద్ద ముఖ్యమంత్రిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు

MUTHOOT HOUSING FINANCE COMPANY LIMITED
Registered Office: TC NO.14/2074-7, Muthoot Centre, Punnen Road, Thiruvananthapuram - 695 034, Corporate Office: 12/A 01, 13th floor, Parinee Crescenzo, Plot No. C38 & C39, Bandra Kurla Complex-G block (East), Mumbai-400051, Email Id: authorised.officer@muthoot.com

DEMAND NOTICE
Under Section 13 (2) of The Securitisation And Reconstruction of Financial Assets And Enforcement of Security Interest Act, 2002

Whereas the undersigned is the Authorised officer of Muthoot Housing Finance Company Ltd. ("MHFCL") under Securitisation And Reconstruction of Financial Assets And Enforcement of Security Interest Act, 2002 and in exercise of powers conferred under Section 13(12) read with Rule 3 of Security Interest (Enforcement) Rules, 2002, issued Demand Notices under Section 13(2) of the said Act, calling upon the following Borrower(s), Co-Borrower(s), Guarantor(s) to discharge in full their liability to the Company by making payment of entire outstanding including up to date interest, cost and charges within 60 days from the date of respective Notices issued and the publication of the Notice as given below as and way of alternate service upon you. As security for due repayment of the loan, the following Secured Asset (s) have been mortgaged to MHFCL by the said Borrower(s), Co-Borrower(s), Guarantor(s) respectively.

Sr. No.	LAN/ Name of Borrower / Co-Borrower/ Guarantor	Date of NPA	Date of Demand notice	Total O/s Amount (Rs.) Future Interest Applicable
1	Loan Account No. MHFLCONVIS 000005003504, 1.Uppada Ramesh 2.Uppadda Velangini Meenakshi 3.Uppada Arjuna Rao (Guarantor)	08-Sep-2025	15-Sep-2025	Rs.14,02,995.33/- (Rupees Fourteen Lakhs Two Thousand Nine Hundred Ninety Five And Paise Thirty Three Only) As on 10-Sep-2025
	Description of Secured Asset(s) /Immovable Property (ies): ALL THAT PART AND PARCEL OF THE PROPERTY HAVING LAND WITH AN EXTENT OF 74.20 SQ YARDS OR 62.04 SQ.MTRS OUT OF 131.65 SQ.YARDS ALONG WITH RCC ROOFED RESIDENTIAL BUILDING SITUATED AT DOOR NO.22-97-11/1, , ASSESSMENT NO.1086372788, OLD ASSESSMENT NO. 520100/1088037105, SY. NO.43/4A1, PEDAGANTYADA VILLAGE , PEDAGANTAYADA MANDAL, WITH IN GVMC LIMITS VISAKHAPATNAM, VISAKHAPATNAM DISTRICT, ANDHRA PRADESH, WITHIN THE LIMITS OF PEDAGANTAYADA SRO, BEING BOUNDED BY BOUNDARIES: EAST : REMAINING HOUSE PART OF DONOR WEST : WAY NORTH : WATER TANK SOUTH : ROAD			
2	Loan Account No. MHFLPROVIS 000005014932, 1. V DHANARAJU ALIAS VASUPALLI DHANARAJU 2.Vasupalli Devi	08-Sep-2025	12-Sep-2025	Rs.9,61,662.66/- (Rupees Nine Lakhs Sixty One Thousand Six Hundred Sixty Two And Paise Sixty Six Only) As on 10-Sep-2025
	Description of Secured Asset(s) /Immovable Property (ies): ALL THAT PART AND PARCEL OF THE PROPERTY HAVING LAND WITH AN EXTENT OF 114 SQ YARDS ALONG WITH RCC ROOFED RESIDENTIAL BUILDING HAVING WITH BUILT UP AREA OF 483 SFT, SITUATED AT DOOR NO.2-267, ASSESSMENT NO.267, ELECTRIC METER NO 116616P022000075 SY. NO.152/27, GRAMA KANTAM, CHIPPADA MADHURA PEDANAGAMAIYYA PALEM, BHEEMUNIPATNAM MANDAL, VISAKHAPATNAM DISTRICT, ANDHRA PRADESH, WITHIN THE LIMITS OF BHEEMUNIPATNAM SRO, BEING BOUNDED BY BOUNDARIES: EAST : VACANT SITE OF VASUPALLI NARASAMMA WEST : VACANT SITE OF VASUPALLI APPAYYAMMA NORTH : VACANT SITE OF BELONGS TO DONOR AND DONEE SOUTH: PANCHAYATHI CC ROAD			

If the said Borrower, Co-Borrower(s) & Guarantor(s) fails to make payment to MHFCL as aforesaid, MHFCL shall be entitled to take possession of the secured asset mentioned above and shall take such other actions as is available to the Company in law, entirely at the risks, cost and consequences of the borrowers.
The said Borrower(s), Co-Borrower(s) & Guarantor(s) are prohibited under the provision of sub section (13) of section 13 of SARFAESI Act to transfer the aforesaid Secured Asset(s), whether by way of sale, lease or otherwise referred to in the notice without prior consent of MHFCL.

Place: Vishakaptanam, Date: 23 September, 2025 — Sd/- Authorised Officer - For Muthoot Housing Finance Company Limited

విశాలాంధ్ర విశాఖపట్నం
పేజి 2
మంగళవారం 23, సెప్టెంబర్ 2025

సిఎం చంద్రబాబును కలిసిన పట్టాభి

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: విశాఖ నగరానికి సోమవారం వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షులుగా నియమించబడ్డ టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభి రామ్ కలసి కృత్జతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో తనను భాగస్వామ్యం చేసినందుకు పార్టీకి ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటూ మంచి పేరు తెస్తానని ఆయన సిఎం చంద్రబాబు నాయుడుతో చెప్పారు. సిఎంకు ఆయన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాన్ని వారికి అందచేశారు.

"ఆపరేషన్ లంగ్స్" ద్వారా సుందర నగరంగా విశాఖ

- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "ఆపరేషన్ లంగ్స్" కార్యక్రమం ప్రజల సహకారం, హర్షాతిరేకంతో విజయవంతంగా కొనసాగుతోందని, తద్వారా నగరాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరమైన, సుందరంగా, పచ్చదనంతో నిండిన ఆధునిక మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమం ఉద్దేశ్యమని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ నగరంలో గల పార్కులు, ప్రధాన రహదారులు, జంక్షన్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమణల నుండి విముక్తి పరచి.. ప్రజలు, వాహనాల రాకపోకలకు, ట్రాఫిక్ సౌలభ్యానికి అవకాశం కల్పించేందుకుగానూ ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమం నగరమంతా చేపట్టి ఇప్పటివరకు 2,470 పైగా ఆక్రమణలు తొలగించబడి, ప్రజల కోసం విశాలమైన రోడ్లు, అందంగా అభివృద్ధి పరిచిన ఫుట్‌పాత్‌లు, సులభంగా వినియోగించుకునేలా జీవీఎంసీ ప్రజల సౌకర్యార్థం ఈ చర్యలు చేపట్టిందని తెలిపారు. అలాగే వీధి వ్యాపారస్తులు వ్యాపారాలను అధికారికంగా, ఇబ్బందులకు గురవకుండా, స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేందుకుగానూ వీధి వ్యాపారులను క్రమ పద్ధతిలో గుర్తించి, వీధి విక్రయ జోన్లలో సక్రమ పద్ధతిలో వారికి కేటాయించేందుకు జీవీఎంసీ ప్రణాళికలను చేపడుతుందని కమిషనర్ తెలిపారు.

నగరంలో గతంలో నియంత్రణ లేకుండా ఎక్కడ పడితే అక్కడ ఆక్రమణలతో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లు , ఇతర చిల్లర వ్యాపారాలు ప్రజలకు, వాహనదారులకు, ట్రాఫిక్ అంతరాయాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నందువలన ఇప్పుడు వాటిని తొలగించబడుతున్నాయని, అనేక చోట్ల ఫుట్ పాత్‌లను, రోడ్లను, జంక్షన్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న అనధికారిక ఫుడ్ స్టాళ్లలో పరిశుభ్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలన ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని వైద్య నిపుణులు సూచిస్తున్నారన్నారు.

విరామం నవల ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: 'ప్రపంచ శాంతి దినోత్సవం' సందర్భంగా "వి.సా.1971" ఆధ్వర్యంలో ద్వారకానగర్‌లోని బి.వి.కె. కళాశాలలో ప్రముఖ రచయిత స్వర్గీయ అంగర వెంకట కృష్ణారావు 'విరామం' నవల, హిందీ సాహిత్యకారులు డాక్టర్ నిర్మలాదేవి చిట్టిళ్ల హిందీ అనువాదం 'విరామ్' ఆవిష్కరణ సభ జరిగింది. ప్రముఖ రచయిత మల్లాప్రగడ రామారావు తమ అధ్యక్ష ప్రసంగంలో కృష్ణారావు ఏ ఆశయాల సాధనకు 1971లో "విశాఖ సాహితి" స్థాపించారో, ఆ దిశగా కృషి చేసేందుకే "వి.సా.1971" 2022లో తొలుత ఒక వాట్సాప్ బృందంగా ప్రారంభమై, ఈ పుస్తకావిష్కరణ సమావేశంతో ఒక సంస్థగా రూపుదిద్దుకుంటుందని చెప్పారు.

నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్ దాస్ మాట్లాడుతూ రెండు ప్రపంచ యుద్ధాల బీభత్సం తర్వాత కూడా ప్రభుత్వాలు గుణపాఠం నేర్చుకోలేదని, ప్రస్తుతం కూడా ప్రపంచవ్యాప్తంగా 56 చోట్ల సాయుధ సంఘర్షణలు జరుగుతున్నాయన్నారు. మేధావి, వినుతికెక్కిన పత్రికా సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "విరామం" పుస్తక సమీక్షలో అంతవరకు యుద్ధం నేపథ్యంలో తెలుగులో వచ్చిన అన్ని నవలలోకి "విరామం" ఉత్తమమైనదని, సాధికారికమైనదని తేల్చారని గుర్తు చేసారు. "విరామం" హిందీలోకి అనువదించిన డాక్టర్ నిర్మలా దేవికి, ప్రచురణ బాధ్యత తీసుకున్న "వి.సా.1971" కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ హిందీ సాహిత్యకారులు డా. ఎస్.కృష్ణబాబు, ఆచార్య పి.కె. జయలక్ష్మి, రచయిత్రి డా. చిట్టిళ్ల నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రభుత్వ నిరంకుశత్వం తగదు

- ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: యూనివర్సిటీ విద్యార్థులపై ప్రభుత్వ నిరంకుశత్వం తగదని ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్ అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్. ఎఫ్. ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టర్ ఆఫీసు వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. పోలీసులు విద్యార్థులపై పాశవికంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఈ సంఘటనను ఆంధ్రా యూనివర్సిటీ పరిరక్షణ కమిటీ తీవ్రంగా ఖండిస్తూ ఉన్నామన్నారు. విద్యార్థుల డిమాండ్లు అన్నీ న్యాయ పరమైనవి, ఉద్యమానికి మేము సంపూర్ణంగా మద్దత్తు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వాలు మారినా ఉన్నత విద్యలో సమస్యలు పరిష్కారం కావటం లేదని ధ్వజమెత్తారు. ఉన్నత యూనివర్సిటీల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఎన్నికల ముందు హామి ఇచ్చిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఏ సమస్య పట్టించుకోవడంలేదని విమర్శించారు. అన్నింటినీ ప్రయివేటుపరం చేసే ప్రయత్నం చేస్తున్నారు, ప్రజాస్వామికంగా ప్రశ్నిస్తున్నవారి పై ఉక్కుపాదం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలు ఇలాగే కొనసాగితే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పట్టక తప్పదని హెచ్చరించారు.

ఆందోళనలో పోలీసులు దురుసుగా వ్యవహరించడం వల్ల పొన్నాడ ప్రగతి అనే ఇంజనీరింగ్ విద్యార్థిని తీవ్రంగా గాయపడి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని గాయపరిచిన త్రీ టౌన్ పోలీసుస్టేషన్ మహిళ పోలీస్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తనకు భవిష్యత్తులో ఏ విధమైన ప్రమాదం సంభవించినా, దానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ అధికారులే సంపూర్ణ భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో అన్ని ప్రజాసంఘాలు ఐక్య కార్యాచరణతో ఉద్యమం ఉధృతం చేస్తాయని హెచ్చరించారు.

లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - విశాఖ: పాత డైరీ ఫారం వెటర్నరీ కాలనీలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు జరుగుతున్నాయి. ఈనెల 21న ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 23 వరకు జరుగుతాయి. ఆలయ స్థానాచార్యులు కందాడై శ్రీనివాస జగన్నాథాచార్యులు, ప్రధాన అర్చకులు చిలకపాటి రాంబాబు మాట్లాడుతూ స్వామివారికి సేవలో తెలిసీ, తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా పవిత్రోత్సవాలను నిర్వహిస్తారని తెలిపారు. మహోత్సవాలు ముగిసిన తరువాత 24వ తేదీన సుదర్శన హోమం జరుగుతుందని చెప్పారు.

ఖుషియా అన్‌లిమిటెడ్ ప్రచారంతో ఎస్‌బిఐ కార్డ్ పండుగ ఆఫర్ 2025

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశపు అతిపెద్ద ప్యూర్ ప్లే క్రెడిట్ కార్డ్ జారీదారు, ఎస్‌బిఐ కార్డ్, 'ఖుషియా అన్‌లిమిటెడ్' ప్రచారంతో పండుగ సీజన్ 2025 కోసం దేశవ్యాప్తంగా విస్తృతమైన ఆఫర్ల అందిస్తోంది. వినియోగదారులు టైర్ 2 మరియు టైర్ 3 నగరాలలో సహా 2900 కి పైగా నగరాలలో ఆన్లైన్, ఆఫ్లైన్ ప్లాట్ఫార్మ్‌పై 1250కి పైగా వ్యాపారులచే నిధులు అందించబడే ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, తక్షణ డిస్కౌంట్ ఆఫర్ల నుండి ప్రయోజనం పొందవచ్చు. ఈ పండుగ ఆఫర్లు కన్స్యూమర్ డ్యూరబుల్స్, మొబైల్స్, ల్యాప్‌టాప్స్, ఫ్యాషన్, ఫర్నీచర్, జువెల్లరీ, ఈ-కామర్స్ మరియు సరుకులతో కలుపుకొని అన్ని కీలక విభాగలపై వర్తిస్తాయి. సౌకర్యము మరియు అనుకూలతలతో కార్డ్‌హోల్డర్లు అధిక-విలువ కొనుగోళ్ళు చేయగలరు అని నిర్ధారించుటకు, ఎస్‌బిఐ కార్డ్ వివిధ భాగస్వామి బ్రాండ్స్ తో భాగస్వామ్యములో అనేక ఈఎంఐ-ఆధారిత ఆఫర్స్ ను ప్రవేశపెట్టింది.

మూత్రపిండాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సెప్టెంబర్‌ను యూరాలజీ అవగాహన మాసంగా పాటిస్తారని, మూత్రపిండాల పట్ల ఏయూ విశ్రాంత రిజిస్టర్ లైన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు అవగాహన కల్పించారు. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడటానికి క్రమం తప్పకుండా తనిఖీలు, జీవనశైలి మార్పులు, సకాలంలో వైద్య సంరక్షణ యొక్క అవసరాన్ని అందరూ గుర్తించడం చాలా ముఖ్యం అన్నారు. సమస్యలు తలెత్తే వరకు తరచుగా విస్మరించబడే మూత్ర వ్యవస్థ, వ్యర్థాలను ఫిల్టర్ చేయడం, ద్రవ సమతుల్యతను కాపాడుకోవడం ద్వారా మన శరీరాలు పనిచేయడానికి నిశ్శబ్దంగా సహాయపడుతుందన్నారు. మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రపిండాల క్యాన్సర్లు, మూత్రపిండాల వైఫల్యాల సంఖ్య పెరుగుదలను గమనించాలన్నారు. 50 ఏళ్లు పైబడిన పురుషులలో ఎక్కువగా కనిపించే సమస్య ప్రోస్టేట్ విస్తరణ, ఇది తరచుగా మూత్ర విసర్జనలో ఇబ్బందికి దారితీస్తుందన్నారు.

డీహైడ్రేషన్, జంతు ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం, ధూమపానం, అధిక ఆల్కహాల్ వినియోగం వంటి జీవనశైలి అంశాలు కూడా ప్రమాదాన్ని పెంచుతాయని హెచ్చరించారు. ఓవర్-ది-కౌంటర్ నొప్పి నివారణ మందులు, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం కూడా కాలక్రమేణా మూత్రపిండాల పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. ప్రతిరోజూ రెండు నుండి మూడు లీటర్ల నీరు త్రాగడం చాలా మంచిదన్నారు.

గాజువాకలో సిల్వర్ జ్యువెలరీ స్టోర్ గోయాజ్ 16వ బ్రాంచ్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం: సిల్వర్ జ్యువెలరీ కేటగిరీలో కొత్త నిర్వచనాన్ని సృష్టిస్తున్న గోయాజ్, వేగంగా దక్షిణ భారతదేశ వ్యాప్తంగా తమ విస్తరణలో భాగంగా గాజువాకలో నూతన స్టోర్ ను ఏర్పాటు చేసింది. ఈ గోయాజ్ షో

రూమును సోమవారం హీరోయిన్ రీతికా నాయక్ ప్రారంభించారు. ఈ తరహా జ్యువలరీలో విభిన్న మోడల్స్ అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామం అన్నారు. గోయాజ్ అధినేత ప్రియాంక మాట్లాడుతూ జ్యువెలరీ కలెక్షన్స్‌లో గోయాజ్ ప్రత్యేకమని తెలిపారు. స్టోర్ విలాసవంతమైన సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. విస్తృతమైన, అద్భుతమైన కలెక్షన్లతో ఇది ఒక ప్రత్యేకమైన షాపింగ్ అనుభవం ఇస్తుంది అని వివాహా, వివిధ పండగలకు అన్ని సందర్భాలకు ఒకే చోట ఆభరణాలు అందుబాటులో ఉండడం తో పాటు దసరా సందర్భంగా తమ స్టోరీ ప్రారంభించి ప్రత్యేకమైన ఆఫర్స్ కూడా ప్రకటిస్తున్నాము అని తెలిపారు. ఈ ఆఫర్లు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 5 వరకు అందుబాటులో ఉంటాయి. సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే ఎంపిక చేసిన డిజైన్స్ ఆభరణాలపై తాము కొనుగోలు చేసిన ఆభరణాల ఖరీదులో 50 శాతం విలువ గల ధర ఆభరణాలు ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు.

ఏఐఐఈఏ పోరాట ఫలితమే బీమా పాలసీలకు జీరో జీఎస్టీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: దేశ వ్యాప్తంగా బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఈఏ) చేసిన నిరంతర పోరాటం, ప్రజాభిప్రాయం సమీకరణ ఫలితంగా, కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై అమలులో ఉన్న 18% జీఎస్టీని ఉపసంహరించుకుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.వరప్రసాద్ తెలిపారు. జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 22, 2025 నుంచి ఇది అమల్లోకి వస్తుందన్నారు. ఈ విజయాన్ని సాధించడానికి 2004 నుంచి నిరంతర పోరాటం చేస్తున్నామన్నారు. మొదట సర్వీస్ టాక్స్ అమలైనప్పటి నుంచి దీన్ని వ్యతిరేకిస్తూ 30 లక్షల పాలసీ హోల్డర్ల సంతకాలతో అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసామని,2024 జూన్-జూలై నెలలో 400కి పైగా ఎంపీలను ప్రత్యక్షంగా కలసి జీఎస్టీ వసూలు అన్యాయం అని వివరించినట్లు తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమా పన్ను మినహాయింపు ప్రజల మౌలిక హక్కు అన్నారు.ఆరోగ్య సేవలపై పన్నులు విధించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హక్కుకు విరుద్ధమన్నారు.ఇది ప్రజలకు కొంత ఉపశమనం కలిగించినా, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఐసీఈయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.కామేశ్వరి, మీడియా ఇన్చార్జి ఏ రామకృష్ణ, వివిధ యూనియన్ ల నాయకులు పాల్గొన్నారు.

రాయల్ స్టార్స్‌లో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: 67వ వార్డు అప్పన్నకాలనీ ఆర్ యస్ ప్లే స్కూల్‌లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కర్‌రావు మాట్లాడుతూ దసరా పండుగ విశిష్టతను, చెడు మీద మంచి సాధించిన విజయానికి సూచికగా ఈ పండుగను నిర్వహించుకుంటారని, పూర్వం మహిషాసురుడనే రాక్షసుడితో దుర్గా మాత 9రోజులు యుద్ధం చేసి విజయం సాధించింది కనుక ఈ పండుగను నవరాత్రులు జరుపుకుంటారని వివరించారు. ఈ సందర్భంగా నర్సరి, యల్ కే జి, యు కే జి చిన్నారులు అమ్మవారి అవతారాల్లో అలరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, స్కూల్ సిబ్బంది సునీత, సత్యవతి, జయలక్ష్మి, కిరణ్ వళ్ళి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు ప్రారంభం కాబోతున్న ఏజిఐఎఫ్ 2025

విశాలాంధ్ర - విశాఖపట్నం: మంగళవారం నుండి అమేజాన్ ఇండియా వారి గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ (ఏ జి ఐ ఎఫ్) 2025 అమెజాన్ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఏజిఐఎఫ్ 2025 లో భాగంగా ప్రముఖ బ్రాండ్లు అయినటువంటి శామ్ సంగ్, ఆపిల్, వన్ ప్లస్, ఐ క్యూ ఓ ఓ, షోవోమీ, రియల్ మీ, లావా మరియు ఇంకా ఎన్నో వాటితో సహా అగ్ర బ్రాండ్స్ నుండి స్మార్ట్ ఫోన్లు మరియు యాక్ససరీస్ యొక్క విస్తృత శ్రేణిపై సంవత్సరంలో అతి తక్కువ ధరల్ని కస్టమర్ల కోసం ఇస్తోందన్నారు. సేల్ ప్రైమ్ సభ్యుల కోసం 24 గంటలు ముందస్తుగా ఇది ప్రారంభమైందన్నారు. వైర్ లెస్ ఇయర్ బడ్స్, ఛార్జింగ్ సొల్యూషన్స్ మరియు ప్రొటక్టివ్ కేసులు వంటి స్మార్ట్ ఫోను, మొబైల్ యాక్ససరీస్ యొక్క విస్తృత శ్రేణి నుండి షాపర్స్ ఎంచుకోవచ్చు అన్నారు. విభిన్న తరహా ఉత్పత్తులపై మంచి రాయితీ ధరలు కల్పిస్తున్నామన్నారు. తక్షణ బ్యాంక్ డిస్కౌంట్లు, కూపన్ ఆఫర్లు, 24 నెలల వరకు నోకాస్ట్ ఈఎంఐ, మరియు ఎక్స్ ఛేంజ్ ఆఫర్లు, ప్రీమియం స్మార్ట్ ఫోన్లు, గాడ్జెట్స్ సహా ఆకర్షణీయమైన ఫైనాన్సింగ్ ఆప్షన్స్ ఏజిఐఎఫ్‌లో ఇంతకు ముందు కంటే మరింత అందుబాటులో ఉంటాయని చెప్పారు.